
## ఈటల గెలవాలని మదన దుర్గమ్మకు పూజలు



పూజలు చేస్తున్న నాయకులు

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని సోమవారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని మదన దుర్గమ్మ ఆలయంలో బిజెపి మండల పార్టీ అభ్యర్థి కోదండం శ్రీనివాస్‌రెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షుడు గుర్రం శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ప్రచార రథానికి పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిసి నాయకుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు ఈటల రాజేందర్‌ను గజ్వేల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆశీర్వదించి కమలం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు భీమరి గణేష్, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి తీగుల్ల యాదగిరి, ఉపాధ్యక్షుడు నర్ర రాజ్‌కుమార్, నాయకులు పానకంటి కరుణాకర్‌రెడ్డి, అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## విద్వేషపూరిత పోస్టులు పెడితే చర్యలు తప్పవు : సిపి

**గజ్వేల్, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):** సోషల్ మీడియా, సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత పోస్టులు, అసభ్య పదజాలంతో పోస్టులు పెట్టినా కేసులు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత హెచ్చరించారు. సోమవారం గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో అసత్యాలను వ్యాప్తి చేసే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వేగవంతంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో ఏమి చేసినా తమకేమీ కాదన్న ధీమాతో విద్వేషపూరిత పోస్టులు పెడుతున్నారని, అలాంటి వారిపై కేసులు నమోదుచేసి పోలీస్ శాఖలో ప్రస్తుతం ఉన్న సాంకేతికత ఆధారంగా పోస్టు పెట్టిన వారిని పట్టుకొని శిక్షించడం జరుగుతుందన్నారు. ప్రజల భద్రత, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగ్రామ్‌లలో పోస్టులు పెట్టే వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

**డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్**

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 30,ప్రభాతవార్త:**
ఎన్నికల నిర్వాహణకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని భాతర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేస్ వ్యాస్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వాహణ సన్నద్ధత పై తెలంగాణ ఎన్నికల కమిషనర్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్,జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల నోటిఫికెషన్ నవంబర్ 3న,వెలువడుతుందని, నామినేషన్ల స్వీకరణకు, ఆర్‌ఓ కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులు పంపిణి చేయాలని అన్నారు. పోస్టల్‌బ్యాలేట్ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఎన్నికల రికార్డులకు సంబందించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు.

**సోషల్ మిడియా సెల్ ఏర్పాటు**

సామాజిక మాద్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడపడిన జిల్లాకు చెందిన అంశాలను పర్యవేక్షించడాఇకి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా సెల్ 24గంటలె పనిచేస్తుందని ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. భాద్యతగల ప్రతి పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల ఉల్లంఘనలకు సంబందించి వాల్సాప్ ద్వారా జిల్లా సోషల్ మీడియా సెల్ వాట్సాప్ నంబర్ 8977485088కు వివరాలు తెలియజేయాలని కోరారు.

**ఆధారాలనులేని నగదు సీజ్**

ఎన్నికల కమీషన్ నిభంధనల మేరకు జిల్లాలో ఇప్పటి వరకు 91కేసులలో 25503790 రుపాయలు సీజ్ చేయడం జరిగిందని, అందులో ఇప్పటివరకు సరిఅయిన అధిరాలు సమర్పించిన 72 మందికి 16740280 రుపాయాల నగదు విడుదల చేసినట్లు తెలిపారు. సోమవారం ఒక్కరోజే ముగ్గురికి 830000 రుపాయలు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.మిగిలిన వారికి సీజ్ చేసిన తమ నగదుకు సంబందించి సరి అయిన ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమీటిలో సమర్పించి డబ్బును విడుదల చేసుకోవాలని నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య

**ఝరాసంగం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** కడుపునొప్పి భరింత లేక జీవితంపై విరక్తి చెంది వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం తెల్లవారు జాము మండలంలోని కొల్లూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎఎస్ఐ యం మల్లేశ్వర్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... కొల్లూర్ గ్రామానికి చెందిన బిడెకన్నె సునీత (34) గత కొంత కాలంగా కడుపునొప్పితో అవస్థలు పడుతూ వస్తోందన్నారు. కడుపు నొప్పి ఎంతకూ తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది గ్రామ శివారులో పట్లోళ్ల వీరన్నకు చెందిన వ్యవసాయ బావిలో దూకం ఆత్మహత్య చేసుకుందన్నారు. మృతురాలికి భర్త అంజన్న, ఇద్దరు ఆడ పిల్లలు, ఒక కుమారుడు ఉన్నారన్నారు. సునిత తల్లి బిడెకన్నె నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ మల్లేశ్వర్ వివరించారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

**ములుగు, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):**
నవంబర్ 30వ తేదీన జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని సిఐ జానకిరాంరెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్‌లు తెలిపారు. ములుగు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని బండమైలారం, కొక్కొండ, కొత్తూరు, ములుగు గ్రామాల్లో సోమవారం కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీకి ఏకగ్రీవ తీర్మానం అబద్దం

**ఆర్యవైశ్య సంఘం నాయకులు**

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య సంఘం ఏ రాజకీయ పార్టీకి మద్దతు పలుకుతూ ఏకగ్రీవ తీర్మానం చేయలేదని సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘం పట్టణ అధ్యక్షులు క్రిష్ణమూర్తి, అధ్యక్షులు రాధా క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకోటి దయాకర్, పట్టణ ఉపాధ్యక్షులు శివకుమార్‌లు సంఘం బాధ్యులతో కలిసి మాట్లాడుతూ ఓ దిన పత్రికలో (వార్త కాదు) ఓ రాజకీయ పార్టీకి మద్దతు పలుకుతూ తీర్మానం చేసినట్లు వార్త ప్రచురితమైందని విచారం వ్యక్తం చేశారు. సంఘం ఏ రాజకీయ పార్టీకి మద్దతు పలకదని పేర్కొన్నారు. సంఘం నాయకులు తమకు ఇష్టమున్న పార్టీకి, అభ్యర్థికి మద్దతు పలుకు కోవచ్చుని, సంఘం మాత్రం మద్దతు పలకదని పేర్కొన్నారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, అక్టోబర్30 ప్రభాతవార్త:**
ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు శిక్షణ తరగతులు శ్రద్ధగా విని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం జిల్లాలోని పీవో, ఏపీవో, పోలింగ్ సిబ్బందికి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ డే సందర్భంగా పీవోలు తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యతలపై క్లుప్తంగా వివరించారు. ఎన్నికల కమీషన్ ప్రతి అంశానికి విధులకు సంబంధించిన నిబంధనలు జారీ చేసిన నేపథ్యంలో పీవో బుక్‌ను పొందుపర్చిన నియమావళి ప్రకారంగా విధులు నిర్వహించాలన్నారు. మాక్ పోలింగ్ సందర్భంగా పాటించవలసిన అంశాల గురించి వివరించారు. మాక్ పోలింగ్ ఉదయం 5.30 గంటల లోగా పూర్తి చేయాలని, కనీసం ఇద్దరు ఏజెంట్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజజు ఈవీఎంలు తీసుకొని పోలింగ్‌డే పూర్తయిన తరువాత సాయంత్రం కాగానే తిరిగి ఇవ్వవలసిన బాధ్య పీవోలదే అన్నారు. ఓటరు బూత్ దగ్గర బీఎల్వో సహాయక కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఓటర్ స్లిప్ ఐడీ కాదని, ఎన్నికల కమీషన్ గుర్తించిన గుర్తింపు కార్డులనడు తీసుకొని రావాలన్నారు. పోలింగ్ బూత్ వద్ద మూత్రశాలలు, త్రాగునీరు, లైటింగ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి సర్వీస్ ఓటరుగా ఫారం-12డీ ఇవ్వడం జరుగుతుందని, ఒక్కొక్క ఎలక్షన్‌కు నిబంధనలు మారుతున్న నేపథ్యంలో పీవోలు శిక్షణ తరగతలు శ్రద్ధగా విని ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర, ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, డీఈవో రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

## బిఆర్ఎస్ పార్టీ అంటేనే సంక్షేమం : ఎమ్మెల్యే





ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి, హాజరైన ప్రజానీకం

**నారాయణఖేడ్, మనూరు, కల్హేర్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అంటే సంక్షేమం, సామాన్య ప్రజల పార్టీ అని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ పట్టణంలోని రహమన్ ఫంక్షన్ హాల్ ఆవరణలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్న సభలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు గడిచిన కూడా నారాయణఖేడ్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరమే నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. గత పాలకులు ఖేడ్ ప్రజల ఓటు బ్యాంకు కోసమే వాడుకున్నారని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నారాయణఖేడ్‌లో విద్య, వైద్యం, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో ఖేడ్‌ను అదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దానని ఆయన పేర్కొన్నారు. నారాయణఖేడ్‌లో రెవిన్యూ డివిజన్‌తో పాటు నాలుగు నూతన మండలాలు, వంద నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పెద్దశంకరంపేట , రేగోడు మండలాలను సంగారెడ్డి జిల్లాలో కలుపాలని సీఎం కేసీఆర్ దృష్టికి తెచ్చారు. దీంతో సీఎం కేసీఆర్ కూడా సానుకూలంగా స్పందించారు. భూపాల్‌రెడ్డి కోరిన విధంగా పెద్దశంకరంపేట, రేగోడు మండలాలను కూడా సంగారెడ్డి జిల్లాలో కలుపుతామని హామి నిచ్చారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు నిర్మాణాలు పూర్తి చేసుకుని తానే వచ్చి ప్రారంభోత్సవం కూడా చేస్తానని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడక ముందు నారాయణఖేడ్ కరువు తండావం చేసిందని రైతులు బోర్లు వేసినా నీళ్ల పడినా కరెంటు లేక ఎన్నో గోసలు పడ్డారని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. కరువుతో అల్లాడిన నారాయణఖేడ్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని సీఎం కేసీఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ మంజూశ్రీ జైపాల్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ రుబినా నజీబ్, వైస్ ఛైర్మన్ పరశురాం, జడ్పీటీసీలీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, నర్సింహరెడ్డి, రాజునాయక్, ఎంపీపీలు, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




స్ట్రాంగ్‌రూం పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## నామినేషన్ ప్రక్రియ వెంటనే ఏర్పాటు చేయండి

**హుస్నాబాద్,అక్టోబరు30,ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అభ్యర్థులు నామినేషన్ వేసే ప్రక్రియను వెంటనే ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అన్నారు.సోమవారం రోజున హుస్నాబాద్‌లోని సమీకృత భవన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆర్‌వో కార్యాలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎన్నికల అధికారి, ఆర్డీవో బెన్‌షాలోమ్‌తో మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే అభ్యర్థులు 100 మీటర్ల దూరంలోనే ర్యాలీలు,ప్రచారాలు ఆపేలా ఏర్పాట్లు చేయాలన్నారు.నామినేషన్ వేసే అభ్యర్థులు మాత్రమే కార్యాలయానికి వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని ఎసిపి సతీష్‌కు తెలిపారు. వచ్చే అభ్యర్థులు పూర్తి సౌకర్యాలు కల్పించాలన్నారు.అనంతరం పట్టణంలోని మోడల్ స్కూల్(ఆదర్శ పాఠశాల)లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూం,డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లను పరిశీలించి బందోబస్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలతో మాట్లాడి వారి విధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారి హాజరు రిజిష్టర్‌ను పరిశీలించారు.గార్డులు విధినిర్వహనలో ఏదైనా లోపాలు ఉన్నట్లయితే వెంటనే రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలని ప్రతిధి కెమేరాలో రికార్డు చేయాలని సూచించారు.విధినిర్వహనలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.మైదానంలో ఉన్న ముండ్ల చెట్లతో పాటు రాళ్లను చదును చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ రవిందర్‌రెడ్డి,సిఐ ఎర్రల కిరణ్,ఎస్ఐ తోట మహేష్,డిప్యూటి తహశీల్ధార్ సతీష్,మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురిపై కేసు నమోదు

**సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు**

**దుబ్బాక, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తి పోటు దాడి జరిగిందన్న విషయంలో దుబ్బాక మండల కేంద్రానికి చెందిన పెద్ది నవీణ్ అనే వ్యక్తి యొక్క ఫోన్‌లో దాడి జరిగిన దానిపై అభ్యంతరకరమైన సోషల్ మీడియాలో పోస్టులు, స్టేటస్ పెట్టడం జరిగింది. ఈ విషయంపై దుబ్బాక పట్టణ బిఆర్ఎస్ కార్యకర్తలు ఆగ్రహానికి గురై నవీణ్ అనే వ్యక్తిపై దాడి చేయడం జరిగింది. అభ్యంతర కరమైన పోస్టులు పెట్టిన నవీణ్‌పై బిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా నవీణ్ అనే వ్యక్తిని కొట్టినటువంటి బిఆర్ఎస్ కార్యకర్తలపై నవీణ్ పోలీస్‌లకు ఫిర్యాదు చెయ్యడం జరిగింది. ఇట్టి విషయంలో ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ తెలిపారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు ఎవరైన పోస్టు చేస్తే వరిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.



టోల్ ఫ్రీసెంటర్, ఎలక్షన్ చెక్ పోస్టుల సీసీ కెమెరాల మానిటరింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

## ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. కలెక్టరేట్ కారా యలయంలో ఏర్పాటు చేసిన 1950 ఎలక్షన్ సంబంధ ఫిర్యాదుల టోల్ ఫ్రీ సెంటర్, ఎలక్షన్ చెక్ పోస్టులలో సీసీ కెమెరాల ద్వారా జరుగుతున్న మానిటరింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ అఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం శాసనసభ ఎన్నికలను నిర్వహించేందుకు వివిధ పద్దతులలో మానిటరింగ్ జరుగుతందని దీంట్లో భాగంగా ఓటర్ల నుంచి ఫిర్యాదులను తీసుకొని పరిష్కరించేందుకు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా మూడు షిఫ్ట్‌ల్లో సిబ్బందితో ఏర్పాటు చేసిన 1950 టోల్ ఫ్రీ నంబరుకు వచ్చే ఫిర్యాదులను రికార్డు చేసి వాటి పరిష్కారానికి తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలో గల 14 ఎన్నికల చెక్ పోస్టు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా జరుగుతుందన్నారు. ఎన్నికలలో పాల్గొనే వివిధ బృందాల వాహనాలు,ఈవీఎంల రవాణాను పకడ్బంధీగా పర్యవేక్షించేందుకు జిపిఎస్ సిస్టం ద్వారా పరిశీలిస్తున్నామన్నారు. అయక వెంట ఈడిఎం అనంద్, సీసీ కెమెరాల అపరేటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలాల్లో పోలీస్ బెటాలియన్ ఫ్లాగ్‌మార్చ్

**హుస్నాబాద్,అక్టోబరు25,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ప్రజలకు ధైర్యం నూరిపోసేందుకు ఓటు హక్కును నిర్భయంగా వేసేందుకు ఉపకరించేలా సోమవారం హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్,నాగారం, పోతారం(ఎస్)వంగరామయ్యపల్లి, మీర్జాపూర్, బల్లునాయక్‌తండా, రాములపల్లితో పాటు అక్కన్నపేట మండలంలోని రేగొండ,గోవర్ధనగిరి, మల్‌చేరువుతండాలలో హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్‌తో కలసి పోలీస్ స్పెషల్‌బెటాలియన్ ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించాయి.ఈ సందర్భంగా గ్రామాలలోని వీధుల్లో పోలీస్ బలగాలు సంచరించాయి.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఓటు విషయంలో ప్రజలను ఎవరైనా వేదింపులకు గురిచేస్తే వెంటనే 100,8712667100కు లేదా భారత ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టిన సివిజిల్ యాప్ ద్వార సమాచారం అందించాలన్నారు.



పోలీస్ బలగాల ఫ్లాగ్‌మార్చ్ దృశ్యం




విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ఛైర్మన్‌లు

## ఎంపిపై హత్యాయత్నం హేయమైన చర్య

**-విలేఖరులతో ఎమ్మెల్యే, ఛైర్మన్లు**

**జహీరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాత్నం హేయమైన చర్యగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, రాష్ట్ర ఐడిసి ఛైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ వై నరోత్తం, డిసిఎంఎస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్, నియోజకవర్గ బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్‌లు ఖండించారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజా తీర్పును ఎదుర్కోలేక భౌతిక దాడులు, హత్యారాజకీయాలకు తెగబడటం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిడిసి ఛైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటి ఛైర్మన్ పెంటారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మంకాల్ సుభాష్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ గుండప్ప, జడ్పీటిసి వినీల నరేష్, మొగుడంపల్లి, కోహీర్ మండలాల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, మాజీ ఆత్మ కమిటి ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సురేష్, నాయకులు పండురంగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, బడంపేట ఆలయ కమిటి ఛైర్మన్ రాజు స్వామి, మాజీ ఛైర్మన్ నరిసంహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**దాడిని ఖండించిన బిఆర్ఎస్ నేత**

**ఝరాసంగం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేయడం సిగ్గుమాలిన చర్యగా మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మాచ్నూర్ వెంకటేశం ఖండించారు. బిఆర్ఎస్ నేతలపై దాడులు చేస్తే చూస్తూ ఉరుకోబోమని హెచ్చరించారు.

## ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి ముమ్మాటికీ ప్రతిపక్షాల కుట్రే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయాదవ్

**మర్కుక్, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):**
దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి ముమ్మాటికి ప్రతిపక్షాల కుట్రేనని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్ ఆరోపించారు. మండల పరిధిలోని దామరకుంటలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయడం దారుణమని పేర్కొన్నారు. రాజకీయంగా ప్రభాకర్‌రెడ్డిని ఎదుర్కోలేకనే హత్యాయత్నం చేసినట్లు తెలిపారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డి, దుబ్బాక నియోజకవర్గంలో భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు, దాడులు చేసినా ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ, సిఎం కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్య, ఏఎం సి డైరెక్టర్ పత్తి బాబు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, ఉపసర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యులు సంగం నర్సింలు, వెంకటేష్, నాయకులు సంతోష్, సాయికుమార్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు అందుకున్న కౌన్సిలర్ గోవిందు రవి



జాతీయ అవార్డు అందుకుంటున్న గోవిందు రవి

**హుస్నాబాద్,అక్టోబరు30,ప్రభాతవార్త**
బహుజన సాహిత్య అకాడమి అందించే జాతీయ అవార్డుకు హుస్నాబాద్ 10వ వార్డు కౌన్సిలర్ గోవిందు రవి ఇటీవల ఎంపిక కాగా సోమవారం రోజున హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమి 6వ సదస్సులో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవిందు రవి గత 15 సంవత్సరాలుగా 10వ వార్డు కౌన్సిలర్‌గా పని చేస్తూ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని వారి సేవలను గుర్తించి వారికి ఈ అవార్డు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి కవి జయరాజు,రాష్ట్ర కమిటి సభ్యులు సంపత్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్

## గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్‌కు అధికారం తథ్యం

### -మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

**జహీరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికలను పురస్కరించుకుని సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యమని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆగం చంద్రశేఖర్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని బిలాల్‌పూర్ గ్రామంలో వస్తున్నా... మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ దశాబ్ద కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలకు, గ్రామాల్లో రోడ్డు వేసిన దుస్థితి కానరావడం లేదన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు ఉద్యమాలు చేస్తే కేసిఆర్ వల్లే తెలంగాణ వచ్చిందని చెప్పుకోవడం విచారకరమని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాంలింగారెడ్డి, ఎంపిపి మాధవి, జడ్పీటిసి రాందాస్, నాయకులు పి నరసింహారెడ్డి, రాజప్ప, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

## జగ్గారెడ్డి గెలుపుకోసం దుబిగుండిలో రాజు పూజలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**సదాశివపేట, అక్టోబరు 30, ప్రభాతవార్త:** సంగారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) గెలుపను కాంక్షిస్తూ జిల్లా స్వర్ణకారుల సంఘం ఉపాధ్యక్షులు, జగ్గారెడ్డి ప్రధాన అనుచరుడు మామిడి రాజు గురుస్వామి కుటుంబ సమేతంగా కర్ణాటకలోని దుబిగుండి గ్రామంలోని శ్రీ భవాని మాత ఆలయంలో ఆదివారం పౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి అభిషేకం చేసి ఒడిబియ్యం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా నిర్వహించారు. సంగారెడ్డి నుంచి జగ్గారెడ్డి మరో మారు శాసన సభ తలుపులు తట్టాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రావాలని అమ్మవారిని వేడుకున్నట్లు రాజు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించిన తాపీ మేస్త్రీ సంఘం

**జహీరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు అన్నారు. పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్మికులు పాల్గొని ఎమ్మెల్యేకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి బిఆర్ఎస్ పాటుపడుతున్నందునే కార్మిక సంఘం తమకు మద్దతు ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, ఎన్నికల కో-ఆర్డినేటర్ దేవిప్రసాద్, కార్మిక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి యాదయ్య, ఉపాధ్యక్షులు సుధాకర్‌లతో పాటు 50 మంది కార్మికులు బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## మహిపాల్‌రెడ్డికి మద్దతు పలికిన బండ్లగూడ ఎస్సీ కాలనీ వాసులు



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి మద్దతు పలుకుతున్న కాలనీ వాసులు

**రామచంద్రాపురం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** పటాన్‌చెరు బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు పలుకుతూ బండ్లగూడ ఎస్సీ కాలనీ వాసులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. పటాన్‌చెరు డివిజన్ బండ్లగూడ ఎస్సీ కాలనీ వాసులు సోమవారం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీ వాసులు పాల్గొని తమ బిఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్‌ల సమక్షంలో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు డప్పు రమేష్, శివకుమార్, గణేష్, గూడెం రాజు, ఓందేవ్, సురేష్, బాలరాజు, ఉప్పరి సురేష్, కృష్ణ, వీరేశం, అనిల్, అశోక్, జంగులు తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మాట్లాడుతూ బండ్ల గూడ పంచాయితీగా ఉన్న సమయంలో 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. పటాన్‌చెరు డివిజన్‌లో కలిపిన అనంతరం జీహెచ్ఎంసి నిధులతో ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించామన్నారు. కార్యక్రమంలో పార్టీ బండ్లగూడ అధ్యక్షులు గోపాల్, నాయకులు శేఖర్, డప్పు మల్లేష్, జీతయ్య, లక్ష్మణ్, సురేష్, కృష్ణ, ఆస్మా యాదమ్మ, చంద్రమ్మ, ఉర్మిళ, పద్మ, సరిత, మేరీ, రజినీ, లక్ష్మి, రాణి, సంగీత, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వాద సభకు రాజారామ్ తండా నాయకులు



సభకు తరలుతున్న బిఆర్ఎస్ నేతలు

**కంగ్టి, అక్టోబరు 30, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్‌లో సోమవారం నిర్వహించి బిఆర్ఎస్ ఆశీర్వాద సభకు మం దలంలోని రాజారామ్ తండా బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. బిఆర్ఎస్‌కు, సిఎం కేసిఆర్‌కు, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేస్తూ డప్పు వాయిద్యాల మధ్య సభకు తరలి వెళ్లారు.

### సరికొత్త అవుట్‌డోర్ అందాలు

విలాసవంతమైన జీవితానికి నగరమే అయినా చల్లటి వాతావరణం నగరాన్ని ఆహ్లాదపరిస్తే ఆరుబయట అందాలను ఆస్వాధించడానికి దుబాయ్ యొక్క అత్యంత ఆకర్షణీయమైన కార్యకలాపాలలో పాల్గొనడానికి ఎన్నో అద్భుతాలు ఇక్కడ ఉన్నాయి. దుబాయ్‌లో వినూత్న అనుభవాలు పొందడానికి ఎన్నో ఉన్నాయి. ఈ ఔట్‌డోర్ అనుభవాలను పరిశీలిస్తే 20,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్నదుబాయ్ క్రొకోడైల్‌పార్కులో 250కిపై గా నైలు మొసళ్లను చూడవచ్చు.

# గల్లి గల్లీలో కారు జోరు-బిఆర్ఎస్‌కు తిరుగులేదు

## బిఆర్ఎస్‌లోకి చేర్చుకుంటున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అమలవుదున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రానున్న శాసన సభ ఎన్నికల్లో రాష్ట్రంలో, పటాన్‌చెరులో బిఆర్ఎస్‌కు తిరుగులేదన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం, భారతీ నగర్ డివిజన్‌లలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు బల్లా చరణ్, శంకర్, అనిరుద్, ప్రశాంత్ తదితరుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డిలు అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోని కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎన్నికలు వచ్చాయని అండగా ఉంటామని మాయమటాలు చెప్పడం హేయంగా ఉందని దుయ్యబట్టారు. గత దశాబ్ద కాలంగా నియోజకవర్గంలోని ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందని, ప్రతి వార్డులో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వారు గుర్తు చేశారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని పరిశీలించాకే బిఆర్ఎస్‌కు మద్దతు పలకాలని సూచించారు. కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధూ ఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డ పుష్పనగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఐలేష్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్‌రెడ్డి, నాయకులు నర్సింహా, గూడెం విక్రమ్‌రెడ్డి, కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

### బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నాయకులు

మండలంలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్, వెంకట్‌గౌడ్, వెంకటస్వామి గౌడ్‌ల ఆధ్వర్యంలో (100మంది) బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మల్లారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాణిక్‌రావుకు తిలకం దిద్దుతున్న మహిళ

## మండలంలో జోరందుకున్న బిఆర్ఎస్ ప్రచారం

### మాణిక్‌రావుకు గ్రామాల్లో ఘన స్వాగతాలు

**ఝరాసంగం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రచారం జోరందుకుంది. మండలంలోని నర్సాపూర్ గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా గ్రామ మహిళలు తిలకం దిద్ది గ్రామంలోని ఘనంగా స్వాగతం పలికారు. బిఆర్ఎస్ హయాంలో కొనసాగిన అభివృద్ధిని వివరించడంతో పాటు అధికారంలోకి మరో మారు రాగానే అమలు చేసే పథకాలపై వివరింఆరు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్, జడ్పీటిసి వినీల నరేస్ తదితరులు పాల్గొన్నారు.

### ఆశీర్వదించండి.. అభివృద్ధికై పనిచేస్తా



బిఆర్ఎస్‌లో చేరుతున్న కక్కరవాడ బిజెపి, కాంగ్రెస్ శ్రేణులు

**ఝరాసంగం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, మరో మారు తనను ఆశీర్వదించాలని జహీరాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాణిక్‌రావు మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. గ్రామంలోని వయో వృద్దుల చెంతకు వెళ్లి అవ్వా... నీ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, జహీరా బాద్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి దేవిశ్రీ ప్రసాద్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, జడ్పీటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌లు, నాయకలు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కక్కరవాడ నాయకులు



విలేఖరులతో మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**ఝరాసంగం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికలకు పురస్కరించుకని ప్రకటించిన మెనిఫోస్టోకు ఆకర్షితులై ఆయా పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్‌లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని నియోజకవర్గ బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని కక్కరవాడ గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు( బిజెపి యూత్ అధ్యక్షులు శరణప్ప, రాజు, సిద్దు, రుద్రప్ప, సంగన్న, నర్సింలు, గోవింద్, కుత్తు, రషీదన, నర్సింలు) బిఆర్ఎస్ పార్టీలో చేరగా దేవి ప్రసాద్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మొగుడంపల్లి జడ్పీటిసి అరుణ మోహన్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచ్‌నూర్ వెంకటేశం, నాయకులు బోజిరెడ్డి, వీందర్‌రెడ్డి, సంజీవ్, గొల్ల సూరన్న, జగదీష్, గౌని నర్సింలు, భోజయ్య, భక్కు నర్సింలు, ఏసప్ప, శ్రీనివాస్, ప్రశాంత్ తదిత రులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీకి ఏకగ్రీవ తీర్మానం అబద్ధం

### ఆర్యవైశ్య సంఘం నాయకులు

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య సంఘం ఏ రాజకీయ పార్టీకి మద్దతు పలుకుతూ ఏకగ్రీవ తీర్మానం చేయలేదని సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘం పట్టణ అధ్యక్షులు క్రిష్ణమూర్తి, అధ్యక్షులు రాధా క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకోటి దయాకర్, పట్టణ ఉపాధ్యక్షులు శివకుమార్‌లు సంఘం బాధ్యులతో కలిసి మాట్లాడుతూ ఓ దిన పత్రికలో (వార్త కాదు) ఓ రాజకీయ పార్టీకి మద్దతు పలుకుతూ తీర్మానం చేసినట్లు వార్త ప్రచురితమైందని విచారం వ్యక్తం చేశారు. సంఘం ఏ రాజకీయ పార్టీకి మద్దతు పలకదని పేర్కొన్నారు. సంఘం నాయకులు తమకు ఇష్టమున్న పార్టీకి, అభ్యర్థికి మద్దతు పలుకుకోవచ్చని, సంఘం మాత్రం మద్దతు పలకదని పేర్కొన్నారు.

## దాడికి నిరసనగా నేడు దుబ్బాక బంద్‌కు పిలుపు

**దుబ్బాక, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** సోమవారం దుబ్బాక నియోజకవర్గంలో దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ఎంపి, బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రబాకర్ రెడ్డిపై కత్తితో దాడి చేసిన సంఘటనకు నిరసగా నేడు దుబ్బాక నియోజకవర్గం బందు పాటించాల్సిందిగా బిఆర్ఎస్ నాయకులు ఆస యాదగిరి, ఆస స్వామి, పర్స కృష్ణ, జీడిపల్లి రవి, చింతల కృష్ణ, బోయ శ్రీను, పాపని సురేష్ గౌడ్, జీడిపల్లి సురేష్, దమ్మగౌని ప్రశాంత్ గౌడ్, దేవరాజులు విజ్ఞప్తి చేశారు. బందుకు ప్రతి ఒక్కరు సమాకరించాలని, ప్రబాకర్ రెడ్డికి అండగా నిలుద్దామని కోరారు.



ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతుల్లో సూచనలు చేస్తున్న అందోలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పాండు

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం తగదు.. గైర్హాజరైతే కఠిన చర్యలు : ఆర్డీవో

**జోగిపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఎన్నికలు సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకే సిబ్బందికి శిక్షణ ఇవ్వటం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎక్కడ ఎన్నికల విధులు నిర్వర్తించాల్సి ఛ్చినా కూడా అందుకు సిద్ధంగా ఉండాలని అందోలు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో పాండు అన్నారు. జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పివో, ఏపివోలకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సోమవారంనాడు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ఎన్నికల విధుల్లో ఎట్టిపరిస్థితుల్లో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలని, గైర్హాజరైతే క్రమశిక్షణ చర్యలుంటాయని పేర్కొన్నారు. గైర్హాజరైన వారి వివరాలు వెంటనే జిల్లా కలెక్టర్‌కు వెళ్తాయని, అందుకని ఎన్నికల విధులనుంచి ఎలాగైనా తప్పించుకోవాలని ప్రయత్నించేవారు, ఆ చర్యలను విరమించుకోవాలని సూచించారు. ఎన్నికల కమీషన్ ఆదేశానుసారం మన మందరం ఎన్నికలు సజావుగా సాగేలా సమర్థవంతంగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి మున్సిపల్ కమీషనర్ తిరుపతి, తహశీల్దారు ఆంటోని, డిప్యూటి తహశీల్దారు మధుకర్‌రెడ్డి, ఎంపిడివో సత్యనారాయణ ఉన్నారు.

## అందోలులో బిజెపి నుంచి స్థానికులకు అవకాశం ఇవ్వాలి!

**జోగిపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** బాబూమోహన్, ఆయన కుమారుడు వీరిద్దరు కూడా తమకు వద్దంటూ బిజెపి పుల్కల్ మండల అధ్యక్షులు బాలయ్య, ఓబిసి మోర్చా జిల్లా సెక్రెటరీ రమణ, అందోలు మండల ప్రధాన కార్యదర్శి నందకుమార్, రేగోడు మండల బిజెపి అధ్యక్షులు ప్రభాకర్‌యాదవ్, జోగిపేట బిజెపి నాయకులు ఆంజనేయులు, మహేందర్‌లు కోరారు. జోగిపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బాబూమోహన్ వల్లనే అందోలులో బిజెపి కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయని, బాబూమోహన్ వైఖరితోనే ఇన్నా ళ్లు నియోజకవర్గంలో తాము మౌనంగా ఉన్నామని పేర్కొన్నారు. స్థానిక అభ్యర్థికి ఎవరికి అవకాశం ఇచ్చినా వారిని గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేవారు.

## దామోదర గెలుపుకోసం విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో పూజలు

**జోగిపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజ నర్సింహ ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకుంటూ జోగిపేటకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు విజయవాడ కనకదుర్గమ్మను వేడుకున్నారు. సోమవారంనాడు వారు విజయవాడలో దుర్గమ్మను దర్శించుకుని దామోదర్ గెలుపొందేలా ఆశీర్వదించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఇందులో జోగిపేటకు చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గొల్ల శరత్‌బాబు, సిడిఆర్ యువసేన నాయకులు కొశికె రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండించిన చింతా ప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటి అక్టోబరు 30,ప్రభాతవారత్త:** ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్య యత్నం ను సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్తి చింతా ప్రభాకర్ ఒక ప్రకటనలో ఖండించారు.దాడి వెనుక రాజాకీయ కుట్ర కోణం ఉందని అనుమానం వ్యక్తం చేశారు.సూటిగా ఎన్నికలను ఎదురుకోలేకన ఇలాంటి పనులు చేస్తూన్నారని ,ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను సవాలని అన్నారు.

## బిజెపి హుస్నాబాద్ టికెట్ మంజులరెడ్డికి కేటాయించాలి

### విలేకరుల సమావేశంలో మంజులక్క యువసేన సభ్యుల డిమాండ్



మాట్లాడుతున్న మంజులక్క యువసేన సభ్యులు

**హుస్నాబాద్, అక్టోబరు30,ప్రభాతవార్త :** వచ్చే శాసనసభ ఎన్నికల్లో హుస్నాబాద్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సీటును అదిస్టానం సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డికి కేటాయించాలని మంజులక్క యువసేన సభ్యులు డిమాండ్ చేశారు.సోమవారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గడిచిన నాలుగేండ్లుగా నియోజకవర్గ వ్యాప్తంగా మంజులరెడ్డి అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారని,అంతే కాకుండా ఎంతో మంది యువత ,విద్యార్థులకునిరుద్యోగులకు చేయూతనందించి ఈ ప్రాంతంలో మంచి పేరు సంపాదించుకున్నారన్నారు.ఈ ప్రాంతంలో మంజులరెడ్డికి బిజెపి టికెట్టు కేటాయిస్తే గెలిపించుకునే బాధ్యత తామే తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు పొన్నాల అశోక్,సూదుల సురేష్,కళ్యాణ్, శ్రావణ్‌రెడ్డి,ప్రవీణ్,మహేష్,కిరణ్,మహేష్,శ్రీకాంత్,అజయ్,రాజు,సందీప్,రమేష్,రాజు,విజయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యసంఘం నాయకుడు నాగేందర్‌గుప్తా మృతి

**హత్నూర అక్టోబరు 30,ప్రభాతవార్త:** హత్నూర మండలం మేజర్ గ్రామపంచాయతీ దౌల్తాబాద్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,వర్తక సంఘం నాయకుడు కల్వ నాగేందర్‌గుప్తా(78)సోమవారం మృతి చెందారు. మండలంలోని వివిధ గ్రామాల లోని ప్రజలకు సుపరిచితుడు,దౌల్తాబాద్ కిరాణవర్తక సంఘంకు 30సం వత్సరాలుగా అధ్యక్షత బాధ్యతలు నిర్వహించారు. దౌల్తాబాద్ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షునిగా పనిచేశారు. దౌల్తాబాద్ గ్రామంలో జరిగిన అంతక్రియలలో స్థానిక ప్రభుఖులు,వివిద వర్గాల ప్రజలు,నర్సాపూర్ నియోయజవర్గం బిజెపి అభ్యర్తి మురళీయాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్, ఎర్రోళ్ల శ్రీనివాస్

## జగ్గారెడ్డి...స్థాయిని మించి మాట్లాడుతున్నావు

### ఎర్రోళ్ల శ్రీనివాస్, చింత ప్రభాకర్

**సదాశివపేట, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావును విమర్శించే స్థాయి ఎమ్మెల్యే జగ్గారెడ్డికి లేదని, ప్రజలకు అందుబాటులో లేక ప్రజాసేవలో ఎమ్మెల్యేగా పారిపాలనలో 5ఏండ్లు విఫలమైన జగ్గారెడ్డికి మళ్లీ ఓట్లు అడిగే హక్కు ఎక్కడుందని రాష్ట్ర ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌లు జగ్గారెడ్డిపై ఫైర్ అయ్యారు. ఆదివారం రాత్రి మండలంలోని ఆనగ్సాన్‌పల్లి, నంది కంది గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. గ్రామానికి చేరుకున్న నాయకులకు గ్రామ మహిళలు మంగళ హారతులతో పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. జగ్గారెడ్డి మతిలేని మాటలు మాట్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 5 సంవత్సరాలలో జగ్గారెడ్డి సంగారెడ్డికి ఎన్నిమార్లు వచ్చారో, ఎన్ని మార్లు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారో, అభివృద్ధి ఎన్ని నిధులు తెచ్చారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. మన బీన్ ఫౌండేషన్ చైర్మన్ ముఖేమ్, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, నంది కంది సర్పంచ్ కుందేన రాజు, ఉప సర్పంచ్ సునీల్, నాగ్సాన్‌పల్లి సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, పార్టీ గ్రామ అధ్యక్షులు రవికుమార్, ఉపాధ్యక్షులు కృష్ణ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**సదాశివపేట, అక్టోబరు 30, ప్రభాతవార్త:** పట్టణంలోని 25వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులను చింత ప్రభాకర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. బిఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలు, ఎన్నికల మెనిఫోస్టోకు ఆకర్షితులపై బిఆర్ఎస్‌లో చేరామని, చింత ప్రభాకర్ గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో ప్రచారం చేస్తామని మొట్లకుంట రవి, అశోక్, బిజ్జందత్తు ప్రభులు అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీలమల్లన్న, సభ్యులు అంజయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్ అమరేం దర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్‌లో చేరిన పొట్‌పల్లి యువకులు

మండలంలోని పొట్‌పల్లి గ్రామానికి చెందిన 60 మంది యువకులు చింత ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన యువకులకు పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. చింత ప్రభాకర్‌ను శాసన సభ తలుపులు తట్టేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పార్టీలో చేరిన కార్తీక్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు,ఆత్మకమిటి డైరెక్టర్ మహేందర్, సర్పంచ్ అశోక్, స్థానిక ఎన్నికల సమన్వయకర్త, ఎంపిటిసి సంతోష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, నాయకులు, ప్రజాప్రతినిధులు సత్యనారాయణ, ఎస్సీ సెల అధ్యక్షులు బేగరి సుధాకర్, శివ శ్రీనివాసనచరణ్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి

ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ, ప్రత్యేక తెలంగాణగా ఏర్పడ్డాక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందని సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ సూచించారు. సోమవారం పట్టణంలోని 2వ వార్డు ఇంచార్జి ఎండి ఖాజా పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో రైతులకు రౌండ్ ద క్లాక్‌గా ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎండి మున్నా, ఎండి వాబీబ్, ఎండి షబీర్, ఎండి తయాబ్, ఎండి యాదుల్లా, ఎండి ఖదీర్, ఎంఇ అంజిద్, కలాం సమీర్, నవీబ్ కేకే బ్రదర్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో యోగకు మంచి ప్రాముఖ్యత

### జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



యోగా పోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** అంతర్జాతీయ స్థాయిలో యోగకు మంచి ప్రాముఖ్యత ఉందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టిటిసి భవన్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న అండర్-14, అండర్-17 బాలబాలికల రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ యోగా పోటీలను సోమవారం సాయంత్రం ప్రారంభించి మాట్లాడారు. యోగను జీవితంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చాలని క్రీడాకారులకు సూచించారు. యోగ చేయడం వలన ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. హెచ్ఎఫ్ జిల్లా అధ్యక్షులు, డిఈఓ ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. అర్గనైజింగ్ కార్యదర్శి సతీష్, రాష్ట్ర పరిశీలకులు కమలాకర్, గణేష్, ఇమ్రాన్, రవీందర్, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, సుజాత, బిక్షపతి, అశోక్, శ్రీనివాస్, రమణారెడ్డి, ఉప్పలయ్య, వెంకటస్వామి, హరికిషన్, రాజ్‌కుమార్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వాద సభకు ఔదత్‌పూర్ బిఆర్ఎస్ నేతలు



ఆశీర్వాద సభకు తరలుతున్న బిఆర్ఎస్ నేతలు

**నాగల్‌గిద్ద, అక్టోబరు 30, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలో సోమవారం నిర్వహించి బిఆర్ఎస్ ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాల్గొంటుండటంతో మండలంలోని ఔదత్‌పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు.

### యూజ్ యూడ్రైవ్ ఆవిష్కరణ

భారతదేశంలోని ప్రముఖ సాధారణ బీమా కంపెనీ లిమిటెడ్ కస్టమర్ల అవసరాలు, వినియోగదారుల అలవాట్లకు నిజంగా విలువనిచ్చే కారు బీమా కవరేజీకి అనువైన విధానాన్ని రిలయన్స్ష్యూర్‌పే యాజ్ యూ డ్రైవ్‌ను ఆవిష్కరించింది. ఇది సంప్రదాయక కారు బీమా పాల సీవలే సమగ్ర కవరేజీని అందిస్తుంది. పూర్తి థర్డ్ పార్టీ ఓన్ డ్యామేజ్ కవరేజీని అందిస్తుంది. ఈ సందర్భంగా రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ రాకేష్‌జైన్ ఈ ఉత్పత్తి ప్రాముఖ్య తను నొక్కి చెప్పారు.